www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 4 జూన్ 2025
5
ఏలూరు

డిసిసిబి ఛైర్మన్‌గా నేడు గన్ని ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

డిసిసిబి ఛైర్మన్‌గా గన్ని వీరాంజనేయులు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికి సంబంధించి ఏలూరు డిసిసిబి ప్రధాన కార్యాలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు. గత నెల 11న డిసిసిబి ఛైర్మన్‌గా గన్ని వీరాంజనేయులును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గన్ని ఆప్కాబ్ ఛైర్మన్‌గానూ నియమితులైన సంగతి తెలిసిందే.

ఏడాదైనా హామీల అమలేదీ..!

ఎన్నికల ఫలితాలొచ్చి నేటికి సంవత్సరం

ముందుకు సాగని 'చింతలపూడి'

పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారంపై అయోమయం

లబ్ధిదారులకు అందని టిడ్కో ఇళ్లు, పామాయిల్ ఫ్యాక్టరీ హామీ అంతే

తాగునీటి సమస్యకు పరిష్కారం లేదాయే

ఫిషింగ్ హార్బర్, గోదావరిపై వంతెనతో సహా అన్ని హామీలూ అంతే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల్లో కూటమి గెలుపొంది ఏడాది పూర్తయ్యింది. 2024 మే 13న ఎన్నికలు జరగ్గా.. జూన్ నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. రెండు జిల్లాల్లో 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు ఉండగా అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులే గెలిచి క్లీన్‌స్వీప్ చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. పాలకొల్లు, ఏలూరుతోపాటు పలు స్థానాల్లో ఊహించని స్థాయిలో భారీ మెజార్టీలతో కూటమి అభ్యర్థులు గెలుపొందారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన నేపథ్యంలో ఏకపక్షంగా పట్టం కట్టిన జిల్లాకు ఇప్పటి వరకూ చేసిందేమిటనే చర్చ జనాల్లో పెద్దఎత్తున సాగుతోంది. రోడ్లపై గుంతలు పూడ్చడం సైతం పూర్తికాని పరిస్థితి ఉంది. ఇంకా అనేక రోడ్లు గుంతలమయంగానే ఉన్నాయి. ఏలూరు నగరంలోని వంగాయగూడెం కేన్సర్ ఆసుపత్రి వద్ద రోడ్డే అందుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు ఎన్నికల్లో కూటమి నేతలుగా చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అనేక హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా ఏఒక్కటీ అమలుకు నోచుకోని పరిస్థితి. మెట్ట ప్రాంతానికి అత్యంత అవసరమైన చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ఇప్పటికీ మొదలు కాలేదు. దాదాపు నాలుగున్నర లక్షలకు సాగు నీరందించే ప్రాజెక్టు గురించి పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. చింతలపూడి, నూజివీడు ఎన్నికల సభల్లో 2026 నాటికే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పనులు పురోగతి చూస్తే ఐదేళ్ల పాలనలోనైనా పూర్తవుతుందా అనే అనుమానాలు నెలకొన్నాయి. ఏడాది పాలనలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షా సమావేశం నిర్వహించిన దాఖలాలు సైతం లేవంటే అతిశయోక్తి కాదు.

పోలవరం నిర్వాసితులకిచ్చిన హామీ అమలేదీ

రాష్ట్రానికి జీవనాడి అని నాయకులు పదేపదే చెబుతున్న పోలవరం ప్రాజెక్టుతో సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు ఇచ్చిన హామీల అమలులోనూ చిత్తశుద్ధి లేకుండా పోయింది. ఎన్నికల పర్యటనలో భాగంగా కొయ్యలగూడెం వచ్చిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోలవరం నిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. తనవంతుగా రూ.కోటి విరాళం ఇస్తున్నట్లు సైతం ప్రకటించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో దాదాపు 135 నివాసిత ప్రాంతాలు ఉండగా 20 వేలకుపైగా కుటుంబాలు ఉన్నాయి. 41.15 కాంటూరులో ఉన్న గ్రామాలను జులై నాటికే ఖాళీ చేయించి గోదావరి వరదల నుంచి ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. 41వ కాంటూరు పరిధిలో లేని అనేక గ్రామాలు వరదలకు మునిగిపోతున్నాయి. ఆయా గ్రామాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటి వరకూ ఆ గ్రామాలను 41వ కాంటూరు పరిధిలో కలపలేదు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని పరిహారం అందించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం ఇస్తామన్న హామీనీ నెరవేర్చలేదు. కొద్దిరోజుల క్రితం పునరావాస ప్యాకేజీ సొమ్ము కొంతమేర వేసినప్పటికీ ఇంటి విలువ, భూమికి భూమి, పునరావాస ఇళ్ల నిర్మాణం పూర్తి వంటివి జరగలేదు. జూన్ వచ్చేసింది. జులై నాటికి 41వ కాంటూరు పరిధిలోని గ్రామాలకు పూర్తి స్థాయి పరిహారం ఇవ్వకుండా ఏవిధంగా తరలిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.

టిడ్కో ఇళ్లులేవు.. ఇళ్ల పాత బకాయిలు ఇవ్వలేదు..!

తాము అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఏడాది పూర్తయినా ఇప్పటి వరకూ ఏలూరు కార్పొరేషన్‌లో 11,816 ఇళ్లు, నూజివీడులో 2,640 టిడ్కో ఇళ్లు జంగారెడ్డిగూడెంలో 937, తాడేపల్లిగూడెంలో దాదాపు ఐదు వేల ఇళ్లు లబ్ధిదారులకు అందించలేదు. భీమవరంలో 9,600 ఇళ్లు ఉండగా ఇంకా ఇళ్లు అందజేయాల్సి ఉంది. దీంతో లబ్ధిదారులకు ఎదురుచూపులే మిగిలాయి. 2014-19 మధ్య ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పెండింగ్ బకాయిలు ఇస్తామని చెప్పారు. రెండు జిల్లాల్లో రూ.81.65 కోట్లు ఇవ్వాల్సి ఉన్నా నేటికీ జరగలేదు.

తాగునీటి సమస్యతో సహా అన్ని హామీలకూ తిలోదకాలు

డెల్టాలో తాగునీటి సమస్యతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆక్వా చెరువులతో తాగునీటి వనరులన్నీ కలుషితమయ్యాయి. గోదావరి నుంచి పైప్‌లైన్ వేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అయితే ఏడాదిలో ఒక్క అడుగూ ముందుకు పడలేదు. నరసాపురం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, గోదావరిపై వంతెన నిర్మాణం ఇలా ఏఒక్కటీ నెరవేర్చలేదు. పెదవేగిలోని పామాయిల్ ఫ్యాక్టరీ పాతది కావడంతో నూనెశాతం సరిగా రావడం లేదు. దీంతో తెలంగాణలోని ఫ్యాక్టరీలపై ఆధారపడాల్సి వస్తోంది. కొత్త ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని అప్పట్లో రైతులు కోరారు. పామాయిల్ రైతుల సమస్యలను తీరుస్తామని చెప్పినా ఇప్పటికీ కొత్త ఫ్యాక్టరీ నిర్మాణం గురించి ఆలోచన సైతం చేయని పరిస్థితి ఉంది.

అమానుషం

చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం - నిందితునిపై బాలిక మేనమామ దాడి

ప్రజాశక్తి - ఆకివీడు

చిన్నారులపైనా అఘాయిత్యాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి.. మృగాళ్లు మాయమాటలతో పిల్లల జీవితాలను ఛిద్రం చేస్తున్నారు.. చిన్నారులని చూడకుండా వారిపై అత్యాచారానికి పాల్పడుతున్నారు.. ఎనిమిదేళ్ల చిన్నారిపై 60 ఏళ్ల వృద్ధుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆకివీడులో చోటుచేసుకుంది.

నిందితుడు
షేక్ మీరా వలీ సాహెబ్

చిన్నారి తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నారి కుటుంబం బతుకుదెరువు కోసం కొంతకాలం క్రితం ఆకివీడు వచ్చి మార్కెట్ ప్రాంతంలో నివాసం ఉంటోంది. ఆ దంపతులకు కుమార్తె (8) ఒక్కరే. రెండో తరగతి చదువుతోంది. వేసవి సెలవులు కావడంతో సోమవారం మధ్యాహ్నం చిన్నారి ఇంటి బయట ఆడుకుంటోంది. ఇంటి ఎదురుగా ఉంటున్న వృద్ధుడు షేక్ మీరా వలీ సాహెబ్ (60) ఆ చిన్నారిని బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కొద్దిసేపటి తర్వాత ఇంటికొచ్చిన చిన్నారి పడుకోవడంతో తల్లి పట్టించుకోలేదు. సాయంత్రం వంట పని పూర్తి చేసుకుని భోజనం చేయాలని చిన్నారిని తల్లి కోరగా నొప్పి అని ఏడుస్తుండటంతో వెంటనే స్థానికంగా ఉన్న పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరిశీలించి చిన్నారి అత్యాచారానికి గురైందని చెప్పడంతో తల్లిదండ్రులు నిర్ఘాంతపోయారు. దీనిపై వెంటనే చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వృద్ధుడు షేక్ మీరా వలీసాహెబ్‌గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై డిఎస్‌పి జయసూర్య మంగళవారం మధ్యాహ్నం ఆ ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు.

నిందితునిపై బ్లేడుతో చిన్నారి మేనమామ దాడి

అత్యాచారానికి గురైన చిన్నారి మేనమామ పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు షేక్ మీరా వలీ సాహెబ్‌పై మంగళవారం ఉదయం దాడి చేశాడు. తన మేనకోడలికి జరిగిన అన్యాయంపై ఆగ్రహంగా ఉన్న ఆయన ఒక్కసారిగా బ్లేడుతో నిందితుని పీక కోశాడు. అప్రమత్తమైన పోలీసులు షేక్ మీరా వలీసాహెబ్‌ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం మీరా వలీ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. నిందితునిపై దాడికి పాల్పడిన మేనమామ వలీ వంటి నిండా రక్తం చూసి పోలీస్ స్టేషన్లో సొమ్మసిల్లి పడిపోయాడు. అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

న్యాయం చేయాలి

డిఎస్‌పికి సిపిఎం, ఐద్వా నేతల వినతి

సంఘటన పట్ల ఐద్వా నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిపిఎం, ఐద్వా నాయకులు డోకల లక్ష్మి, సందక ఉదయ కుమారి, దొడ్డి పద్మ, బొక్కా కళ్యాణి చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో డిఎస్‌పి జయసూర్యను కలిసి మాట్లాడారు. ఎస్ఐ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.

వైసిపి నేతల పరామర్శ

నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ ఛైర్‌పర్సన్ పుప్పాల సత్యనారాయణ పండు, వైసిపి పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

నిందితునికి టిడిపి సభ్యత్వం రద్దు

దోషిని శిక్షించండి : టిడిపి

మార్కెట్ వద్ద చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన మీరా వలీ సాహెబ్‌ను టిడిపి ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు మోటుపల్లి ప్రసాద్ ప్రకటించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలీ పార్టీలో సాధారణ సభ్యుడిగా ఉన్నారు తప్ప, ఏనాడూ ఏ కార్యక్రమాలకూ హాజరు కాలేదని తెలిపారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నవ్వుకోట్ల రామారావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొల్ల వెంకట్రావు, గంధం ఉమా సత్యనారాయణ, సీనియర్ నాయకుడు గుంట్ల గణపతి పాల్గొన్నారు.

నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి : వైసిపి

అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని బహిరంగంగా ఉరితీయాలని వైసిపి శ్రేణులు డిమాండ్ చేశాయి. మంగళవారం వైసిపి పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చిన్నారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు నంద్యాల సీతారామయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్, నాయకులు ధనరాజు ఎన్.సావిత్రి మోరా జ్యోతి, కుంకట్ల దానయ్య, గేదెల అప్పారావు పాల్గొన్నారు.

సమైక్యతా యాత్రలతో రాజ్యాంగ పరిరక్షణ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, బి.బలరాం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకు సమైక్యతా యాత్రలు నిర్వహించి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, బి.బలరాం అన్నారు. సిపిఎం జిల్లా విస్తృత సమావేశం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. తొలుత పార్టీ పతాకాన్ని జిల్లా నేత ఎం.నాగమణి ఆవిష్కరించారు. మధ్యాహ్నం పట్టణంలో నిర్వహించిన సమైక్యతా ర్యాలీలోనూ, సమావేశంలోనూ ఉమామహేశ్వరరావు, బి.బలరాంతోపాటు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రదాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత, సమైక్యతా స్ఫూర్తి అపురూపమన్నారు. మతాన్ని తెలుసుకుని హత్య చేయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజనను తీసుకురావాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారని అన్నారు. అయితే దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి ఈ పథకాన్ని వమ్ముచేశారన్నారు. అయితే కొన్ని శక్తులు ఉగ్రవాదానికి, మతంతో ముడేసి ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నాయని, ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని వదిలేసి వక్రబుద్ధితో మతోన్మాదాన్ని, ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి దేశాన్ని బలహీనపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, పి.రామకృష్ణ, కె.శ్రీనివాస్, జి.రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.జీవరత్నం, తామా ముత్యాలమ్మ, వై.నాగేంద్రరావు, జి.వెంకట్రావు, తెల్లం దుర్గారావు, పి.మంగరాజు, డి.రమేష్, ఎస్.మహంకాళి, కె.భాస్కర్, అందుగుల ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

ర్యాలీలో మాట్లాడుతున్న నేతలు

12కు చేరిన కరోనా కేసులు

ఏలూరు సిటీ :జిల్లాలో మంగళవారం నాటికి 12 కరోనా కేసులు నమోదైనట్లు డిఎస్ఒ డాక్టర్ నరేంద్రకృష్ణ తెలిపారు. మంగళవారం కొత్తగా ఒక కేసు నమోదైందని పేర్కొన్నారు. ఇప్పటికి ఇద్దరు చికిత్స పొంది కోలుకున్నారని తెలిపారు. కేసులు నమోదైన ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా సోకినవారు హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నారని, ఎవరికీ ప్రాణాపాయ స్థితి లేదని తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

30 వరకు బాల కార్మిక వ్యతిరేక మాసోత్సవ అవగాహనా కార్యక్రమాలు

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను, ఈ చర్యలకు పాల్పడే వారిపై తీసుకునే చట్టపరమైన అంశాలపై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్మిక శాఖచే బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టానికి సంబంధించిన అవగాహనా వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ వృత్తిలోనైనా 14 నుంచి 18 సంవత్సరాల్లోపు బాలలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టుకుని పని చేయిస్తే చట్టప్రకారం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాలలకు ఎదురయ్యే వివిధ సమస్యలు, బడి బయట పిల్లలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలన్నారు. బాల కార్మికుల గురించి ఏదైనా ఫిర్యాదు కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ని సంప్రదించవచ్చునన్నారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో డివిజన్ స్థాయిలో పోలీసు, రెవెన్యూ శాఖలను సమన్వయం చేసుకుని కార్మిక వ్యవస్థ ముందుకు వెళ్లడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు. బాల కార్మికులకు ఆస్కారం ఉన్న హాట్‌స్పాట్లను గుర్తించాలన్నారు. కార్మిక శాఖ మండలస్థాయిలో పోలీసు, రెవెన్యూ సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుని తనిఖీల నిర్వహణ చేపట్టడం ద్వారా ఇటుక బట్టీలు, మైనింగ్ పరిశ్రమల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల వద్ద, డెయిరీ పరిశ్రమల్లో ఉన్న బాల కార్మికులను గుర్తించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. ఈ దిశగా ఈ నెల 10వ తేదీ వరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఆక్వా పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించాలన్నారు. ఈ నెల 12 నుంచి ఏలూరు అర్బన్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. అనంతరం పాఠశాలలు తెరిచిన అనంతరం స్కూల్ టైమ్‌లో దుకాణాలు, హోటళ్లు తదితర ప్రాంతాల్లో పిల్లలు కన్పిస్తే వారిని విచారించి బాల కార్మికులుగా గుర్తిస్తే ఆయా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. బడి బయటి పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడమే కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా విద్యా శాఖాధికారులు చొరవ చూపాలన్నారు. పెళ్లిళ్ల సీజన్ సమయంలో బాల్యవివాహాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ సెక్షన్ 3ఎ కింద 14 సంవత్సరాల వయస్సు నిండిన 18 సంవత్సరాల వయస్సు పూర్తి కాని కౌమార వయస్సులో ఉన్న వారి చేత నిర్దేశిత ఎ, బి షెడ్యూల్లో పేర్కొన్న నిషేధిత ప్రమాదకర వృత్తులు, ప్రక్రియలో పని చేయించుకోవడం లేక పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధమన్నారు. సమావేశంలో ఉప కార్మిక కమిషనర్ పి.శ్రీనివాస్, అసిస్టెంట్ కార్మిక కమిషనర్ జి.నాగేశ్వరరావు, సిఐ ఎం.సుబ్బారావు, సోషల్ వెల్ఫేర్ జెడి ఎం.ముక్కంటి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఆర్.మాలిని, ఐసిడిఎస్ పీడీ పి.శారద, డిసిహెచ్ఎస్ డాక్టర్ సిహెచ్.సూర్యచక్రవేణి, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

20వ రోజు కొనసాగిన దీక్షలు

ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం కోసం ఉద్యమం ఉధృతం చేస్తాం: ఆదివాసీ జెఎసి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం సాధన కోసం ఆదివాసీ జెఎసి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం 20వ రోజు కొనసాగాయి. దీక్షా శిబిరాన్ని ఎజెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి సోడెం ముక్కయ్య సందర్శించి మాట్లాడారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల చట్టం తక్షణమే చేయాలని, గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో అచ్చయ్యపాలెం సర్పంచి కుంజా వెంకటేశ్వరరావు, కెఆర్‌పురం సర్పంచి యు.బుజ్జి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు కుంజా కృష్ణంరాజు, తెల్లం శ్రీను, పూసం శ్రీను, కుంజా రమేష్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ నేత తెల్లం గంగరాజు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న నేతలు

జిల్లా వ్యాపంగా మేలో 1684 కేసులు నమోదు

ఏలూరు స్పోర్ట్స్ : జిల్లావ్యాప్తంగా మే నెలలో వాహన తనిఖీలు నిర్వహించి 1684 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జంగారెడ్డిగూడెం, నూజివీడు, ఏలూరు పరిధుల్లో వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. పన్ను చెల్లించకపోవడం, ఫిట్‌నెస్ లేకపోవడం వాహనాలపై, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి అంశాల్లో కేసులు నమోదు చేసి రూ.62.11 లక్షల జరిమానా విధించారని తెలిపారు. 72 వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న మదానీ ఆలీ

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఆర్‌టిఒ మదానీ ఆలీ

ప్రజాశక్తి - టి.నరసాపురం

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని జంగారెడ్డిగూడెం ఆర్‌టిఒ మదానీ ఆలీ హెచ్చరించారు. మండల కేంద్రమైన టి.నరసాపురంలో పర్యటించిన ఆయన రహదారి భద్రతపై వాహనదారులకు మంగళవారం అవగాహన కల్పించారు. మదానీ ఆలీ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని హితవు పలికారు. 14, 15 ఏళ్ల చిన్నారులు సైతం వాహనాలు నడుపుతున్నారని, ఫలితంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించొచ్చన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో నడపరాదని హెచ్చరించారు. రోడ్డు నిబంధనలు పాటించని వారిపై నగదు జరిమానాతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎస్ఎస్.రంగనాయకులు, వై.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లింట్లో గ్యాస్ లీక్..

పెళ్లి కొడుకుతోపాటు మరో ఆరుగురికి గాయాలు - ఎసి, వాషింగ్ మిషన్ దగ్ధం

ప్రజాశక్తి - పెనుగొండ రూరల్

పెళ్లింట వంట గ్యాస్ లీక్ అవ్వడంతో ఏడుగురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన పెనుగొండలోని చెరుకువాడలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెనుగొండకు చెందిన ఇవ్వల విజయ కుమారుడు శ్రీనివాస్‌కు ఈ నెల నాలుగో తేదీ బుధవారం పెళ్లి జరగనుంది. ఈ నేపథ్యంలో ఇంట్లో బంధులవులతో సందడిగా ఉంది. ఈ క్రమంలో విజయ మంగళవారం ఉదయం టిఫిన్ తయారు చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు వ్యాపించాయి. దీంతో పక్కనే ఉన్న ఎసి, వాషింగ్ మిషన్ పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్యాస్ వద్దే ఉన్న విజయతో పాటు ఐదుగురు బంధువులు గాయపడ్డారు. మంటలు అదుపు చేసే క్రమంలో పెళ్లికొడుకు శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం పెళ్లి జరగాల్సి ఉంది. గాయపడిన ఏడుగురు తణుకు ప్రయివేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని బంధువులు తెలిపారు.

కాలిపోయిన వాషింగ్ మిషన్

నకిలీ కరెన్సీ చలామణిలో ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - తణుకు

నకిలీ కరెన్సీ నోట్లు చలామణి చేస్తున్న ఐదుగురు వ్యక్తులను మంగళవారం తణుకు పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. తణుకు పట్టణంలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి వద్ద సిడిఎం మెషిన్‌లో జమచేయడంతో గుట్టురట్టైంది. ఈ ఘటనలో మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంది. తాడేపల్లిగూడెం డిఎస్‌పి విశ్వనాధ్ వెల్లడించారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామానికి చెందిన అడబాల ఆంజనేయమూర్తి, పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన జుత్తిగ నాగరాజు, యలమంచిలి మండలం కాజ గ్రామానికి చెందిన దిగుమర్తి ఏసు, భీమవరం మండలం యల్లమెల్లిపురం గ్రామానికి చెందిన తోట రామచంద్రరావు, తణుకు ఎన్‌జిఒ కాలనీకి చెందిన పినిశెట్టి చక్రధర్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1,67,600 విలువైన 200 నోట్లు 838 స్వాధీనం చేసుకున్నారన్నారు. మిగిలిన వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఆంజనేయమూర్తి పలు కేసుల్లో నిందితునిగా ఉన్నాడన్నారు.

పిఎం ఇజిపి యూనిట్ల స్థాపనపై దృష్టి పెట్టాలి

సింగిల్ విండో పథకం ద్వారా 52 పరిశ్రమలకు అనుమతులు

ఆరు పరిశ్రమలకు రూ.44.66 లక్షలు ప్రోత్సాహకాలు : కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలోని గిరిజన ప్రాంతంలో ఉద్యాన సంబంధిత, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై అవగాహన కల్పించేందుకు ఏజెన్సీ ప్రాంతంలో వర్క్‌షాప్ నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశపు హాలులో జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యాన సంబంధిత, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే విధంగా ఉద్యానశాఖ, ఐటిడిఎ అధికారులు సమన్వయంతో వర్క్‌షాప్ నిర్వహించాలన్నారు. పిఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి ప్రగతి తీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ పథకం కింద బ్యాంకు రుణాలు మంజూరైనా రుణాలు తీసుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రాకపోవడానికి గల కారణాలను గుర్తించాలన్నారు. దీనిపై రానున్న 15 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేయాలని ఎల్‌డిఎంను కలెక్టర్ ఆదేశించారు. పిఎంఇజిపిపై కలెక్టర్ సమీక్షిస్తూ సంబంధిత మంజూరైన యూనిట్ల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎంను ఆదేశించారు. జిల్లాలో సింగిల్‌విండో కింద దరఖాస్తు చేసుకున్న 52 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో 51 మంది పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తూ సమావేశం ఆమోదం తెలిపింది. మిగిలిన ఒక దరఖాస్తుకు సంబంధించి లీగల్ అండ్ మెట్రాలజీ వారివద్ద పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సరైనరీతిలో స్పందించని అధికారికి షోకాజ్ నోటీసు జారీచేయాలని ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి ఆరు పరిశ్రమలకు రూ.44.66 లక్షలు ప్రోత్సాహకాలుగా మంజూరుకు సమావేశం ఆమోదం తెలిపింది.

ఆదర్శప్రాయులు హరికృష్ణ

వర్ధంతి సభలో ప్రముఖులు

ప్రజాశక్తి - దెందులూరు

ఉపాధ్యాయ నాయకులు, విద్యావంతుడు, కీర్తిశేషులు గోగిరెడ్డి హరికృష్ణ మూడో వర్ధంతి సభ మండలంలోని కొవ్వలిలో శ్రీ భక్తాంజనేయ ఆలయ ప్రాంగణంలో అమ్మ సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది శ్రీ కట్టా సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఛైర్మన్ కట్టా సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నతనం నుంచి పట్టుదలతో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని, కష్టపడి చదువుకుని గోగిరెడ్డి హరికృష్ణ ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అనేకమంది విద్యార్థులకు మార్గదర్శకుడైన హరికృష్ణ మాస్టారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ విజయవంతమైన గోగిరెడ్డి హరికృష్ణ ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలని తనతో ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తన అన్నయ్య గోగిరెడ్డి వెంకట రామకృష్ణ అభినందనీయులన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మానవత విద్యానిధి ఛైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ హరికృష్ణ గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తి చేపట్టి చదువు ఆవశ్యకత, విద్య విలువ తెలియజేశారని కొనియాడారు. విశిష్ట అతిథిగా దెందులూరు ఎంఇఒ ఎవిఎన్.వరప్రసాద్ చేతులమీదుగా 2024-2025 సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో మొదటి, రెండు, మూడు, నాలుగు, ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు, నోట్ బుక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్‌ఎం ఎస్ఎల్ఎన్‌వి.శర్మ, విశ్రాంతి ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం శొంఠియాల కస్తూరిరావు, కడియాల కృష్ణారావు, పోలవరపు దేవరత్నాకరరావు, కడుపు కన్నయ్య, నాగాస్త్ర, చేతుల మీదుగా పలువురికి రూ.18 వేల విలువైన నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం అల్పాహారం అందించారు.

కానుకొల్లు జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంగా ప్రసాద్

ప్రజాశక్తి - మండవల్లి

మండలంలోని కాను కొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎ.ప్రసాద్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో తమిరిస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఆయన కానుకొల్లుకు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా ఉన్న మాధవ్‌కుమార్ వెన్ననపూడి పాఠశాలకు బదిలీపై వెళ్లారు. ప్రసాద్‌ను సిబ్బంది శాలువాలు, పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.


ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిబ్బంది

సుజుకి యాక్సెస్ వాహనాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

శ్రీకృష్ణ సుజుకి మోటార్స్ ఆధ్వర్యంలో నూతనంగా సుజుకి యాక్సెస్ వాహనాలను ఏలూరులోని ఎన్ హోటల్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపి సుజుకి సేల్స్ రీజనల్ మేనేజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ సుజుకి యాక్సెస్ రైడ్ కనెక్ట్ టిఎఫ్‌టి ఎడిషన్ నూతనంగా ప్రారంభించినట్లు తెలిపారు. బ్లూటూత్ కనెక్షన్, నావిగేషన్, లాస్ట్ పార్క్ లొకేషన్, వెదర్, స్పీడ్ ఎక్సీడింగ్, వాట్సాప్ మెసేజెస్ కాల్స్, నార్మల్ కాల్స్ నోటిఫికేషన్ రావడం ఈ వాహనాల ప్రత్యేకత అని చెప్పారు. శ్రీకృష్ణ మోటార్స్ అధినేత నారాశేషు మాట్లాడుతూ ఏలూరు నగర ప్రజలు శ్రీకృష్ణ సుజుకి మోటార్స్‌ను సందర్శించి వాహనాలు కొనుగోలు చేయాలని కోరారు. నేటి ప్రజలకు ఉపయోగపడే విధంగా నూతన ఫీచర్స్‌తో నూతన వాహనాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ రీజినల్ మేనేజర్ సునీల్, ఏరియా సేల్స్ మేనేజర్ అరుణ్‌కుమార్, నారా వెంకట నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.


యాక్సెస్ వాహనాలు ప్రారంభిస్తున్న ప్రముఖులు

స్వచ్ఛ నగరంగా ఏలూరు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

నగరాన్ని స్వచ్ఛ ఏలూరుగా తీర్చిదిద్దేందుకు ముందస్తు ప్రణాళికతో వెళు న్నామని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని శానిటేషన్ పనులకు ఆటంకం కలగకూడదని నూతన ట్రాక్టర్లు కొనుగోలు చేశామని ఎంఎల్‌ఎ బడేటి చంటి, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.54 లక్షలతో నూతనంగా కొనుగోలు చేసిన తొమ్మిది ట్రాక్టర్లను వారు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ నగర పాలక సంస్థలో చాలావరకు ట్రాక్టర్లు మరమ్మతులకు వచ్చి శిథిలావస్థకు చేరాయన్నారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని తొమ్మిది కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేశామన్నారు. శానిటేషన్ విషయంలో ప్రజల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదన్నారు.

వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్

ప్రజాశక్తి - టి.నరసాపురం

వికలాంగులకు, వృద్ధులకు నేరుగా ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయనున్నట్లు జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ అధికారి ఎంవి.రమణ అన్నారు. రేషన్ షాపుల వద్దే రేషన్ పంపిణీ విధానాన్ని మండల కేంద్రమైన టి.నరసాపురంలో మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒకటో నెంబర్ రేషన్ షాపును తనిఖీ చేసి రేషన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం మెట్టగూడెంలో ఇంటివద్దే మంచంలో ఉన్న అనగాని చిట్టెమ్మ, కాశగాని కనకదుర్గ అనే వృద్ధులకు స్వయంగా వెళ్లి రేషన్ అందించారు. ఆమెతో పాటు తహశీల్దార్ టి.సాయిబాబా, సీనియర్ అసిస్టెంట్ హరిబాబు, విఆర్ ఫణి కుమార్, సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - మండవల్లి

2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను 12న పున:ప్రారంభించడానికి పూర్తిస్థాయిలో సర్వం సిద్ధం చేశామన్నారు. ఐదో తేదీ నుంచి పాఠశాలలో సంసిద్ధత కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇస్తున్నామని, విద్యార్థులకు కావాల్సిన పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పాఠశాల ప్రారంభానికి ముందే అందుబాటులో తీసుకొచ్చి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పాఠశాల ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాకు ఎంపిక కావడం ద్వారా సుమారు రూ.18 లక్షల నిధులు వచ్చాయని తెలిపారు.

నేటి నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - భీమడోలు

పూళ్ల 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, కొత్త విద్యుత్ లైన్లు వేయడం వంటి పనులు ఈ నెల నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు చేయనున్నట్లు ఏలూరు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కెఎం.అంబేద్కర్ తెలిపారు. ఈ నేపథ్యంలో కురెళ్లగూడెం 11 కెవి ఫీడర్‌తో పాటు, పెద్ద లింగంపాడు, చిన లింగంపాడు ఆవాస ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. మరమ్మతులు కొనసాగుతున్న ప్రాంతాల్లో నిర్ణీత తేదీల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నేరాలు - ఘోరాలు

కడుపునొప్పి తాళలేక...

ప్రజాశక్తి - భీమడోలు

కడుపు నొప్పి తాళలేక పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అన్నేవారిగూడెం గ్రామానికి చెందిన అన్నెపు దుర్గాప్రసాద్ (35) ఇటీవల కాలంలో తరచూ కడుపు నొప్పితో బాధ పడుతున్నారు. మంగళవారం నొప్పిని భరించలేక పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

జోడాన్ బ్రైమర్‌లో నాణ్యమైన విద్య

స్కూల్ కరస్పాండెంట్ పి.వినూత్న, అకడమిక్ డైరెక్టర్ జి.అరుణ్‌కుమార్

ప్రజాశకి - జంగారెడ్డిగూడెం

నాణ్యమైన విద్య జోడాన్ బ్రైమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సొంతమని పాఠశాల కరస్పాండెంట్ పి.వినూత్న, అకడమిక్ డైరెక్టర్ జి.అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడారు. స్కూల్‌ను 2014లో జంగారెడ్డిగూడెంలో స్థాపించినట్లు చెప్పారు. అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, న్యాయవాదులు, వైద్యులు, ఇంజినీర్లచే ఈ స్కూల్ స్థాపించినట్లు చెప్పారు. స్కూల్‌లో నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యాబోధనలు అందించనున్నట్లు తెలిపారు. పెద్ద పట్టణాల్లో లభించే విశ్వస్థాయిలో విద్యను ఇక్కడ విద్యార్థులకు అందించాలనే ఆశయంతో ఈ పాఠశాలను స్థాపించినట్లు తెలిపారు. మొదట్లో కొంతమంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల నేడు జిల్లాలో ఉత్తమ ఫలితాలిచ్చే విద్యాసంస్థల్లో ఒకటిగా నిలిచిందన్నారు. విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసే విధంగా మలిచే ప్రయత్నమే ఈ పాఠశాల ప్రత్యేకత అని తెలిపారు. ఈ స్కూల్ మౌలిక సూత్రం చదువుతో పాటు చైతన్యం అని చెప్పారు. ఇక్కడ బోధనా విధానం పూర్తిగా విద్యార్థి కేంద్రితంగా ఉంటుందన్నారు. ప్రాక్టికల్ బేస్ట్ టీచింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, మోటివేషన్, కెరీర్ అవగాహన తరగతులు, మెడికల్ కేర్, గ్రూప్ డిస్కషన్, సెమినార్లు, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి తమ ప్రత్యేకత అని చెప్పారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు గొప్ప విజయం సాధించారన్నారు. ఆర్.జానుశ్రీ 569 మార్కులు, కె.విజయ, డి.భార్గవిదేవి 520 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను కేవలం పరీక్షల్లోనే కాకుండా జీవితం అనే పరీక్షలోనూ విజేతలుగా తయారుచేయడమే స్కూల్ లక్ష్యమన్నారు. సమాజానికి మంచిపౌరుల్ని, నైతిక విలువలతో కూడిన నాయకులుగా తీర్చిదిద్దడమే పాఠశాల ధ్యేయమని తెలిపారు.

వినూత్న

అరుణ్‌కుమార్

సిపిఎం మండల కమిటీ సభ్యుడు మృతి

ప్రజాశక్తి - చాట్రాయి

ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సీనియర్ సభ్యులు పొదిల సంజీవరావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహానికి సిపిఎం సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మేడేపల్లి హెూలీ మేరీ, పార్టీ సభ్యులు రంగారావు, నాగేశ్వరరావు, మయూత, రాంబాబు, తదితరులు నివాళులర్పించారు.


సంజీవరావు (ఫైల్)

జనరిక్ మందుల షాపు మూత

ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి- ద్వారకాతిరుమల

మండల కేంద్రమైన ద్వారకాతిరుమలలో ఉన్న జనరిక్ మందుల షాపు మూత పడటంతో మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనరిక్ మందులు దొరకక అత్యధిక ధరలు వెచ్చించి బ్రాండెడ్ మందులు కొనలేక తీవ్ర అవస్థలకు గురవుతున్నామని ద్వారకాతిరుమల, చుట్టపక్క గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అందుబాటులో తక్కువ ధరలకు మందులు అందించే జనరిక్ షాపు తక్షణమే తెరిచి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండల పరిధిలోని దిగవల్లి, ఈస్ట్ దిగవల్లి, ముక్కోలుపాడు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ రాఘవేంద్రనాథ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ వేతనదారులు విధిగా సమయానికి పనికి హాజరవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఫేక్ అటెండెన్స్ నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంద రోజులు పని పూర్తి చేసిన వేతనదారులకు శిక్షణ కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

'ప్రభుత్వంపై జగన్ విమర్శలు తగవు'

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఈ నెల నాలుగో తేదీన వైసిపి వెన్నుపోటు దినంగా ప్రకటించిన నేపథ్యంలో వైసిపి అధినేత జగన్ అరాచక పాలనలో సామాన్య ప్రజలతో పాటు తన సొంత కుటుంబ సభ్యులకు సైతం వెన్నుపోటు పొడిచారని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏలూరులోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక అర్హత జగన్‌కు లేదన్నారు. వైసిపి గత ఐదేళ్ల అరాచక పాలనలో సామాన్య ప్రజలతో పాటు జగన్ మోహన్ రెడ్డి సొంత కుటుంబ సభ్యులు వెన్నుపోటుకు గురయ్యారన్నారు.

నిబంధనల ప్రకారమే మెనూ తయారు చేయాలి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథక ఏజెన్సీ నిర్వాహకులైన కుక్ కం హెల్పర్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ తయారు చేయాలని, ఆహారం రుచికరంగా వండాలని, సమయానికి పాఠశాలకు వచ్చి వంట తయారు చేయాలని, వంట గదుల్లో పరిశుభ్రతను పాటించాలని ఆగిరిపల్లి ఎంఇఒ కె.సర్వేశ్వరరావు అన్నారు. కుక్, హెల్పర్స్‌కు ఒక రోజు శిక్షణా తరగతిని స్థానిక హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వట్టిగుడిపాడు మెయిన్ ఎంపియు పాఠశాలలో కుక్ పరిమి నిర్మలకుమారి వ్యవహరించగా, ఎంఇఒ-2 కె.ఆనంద్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు పి.పుష్పలత, సిఆర్ఎంటిలు, సిఆర్‌పిలు, 40 మంది కుక్ కం హెల్పర్లు పాల్గొన్నారు.

దళిత యువకులపై పోలీసుల దాడి దారుణం

కెవిపిఎస్ ఆధ్వర్యాన నిరసన

ప్రజాశకి - జంగారెడ్డిగూడెం

దళిత యువకులపై పోలీసుల రాక్షసత్వాన్ని ఖండించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ అన్నారు. తెనాలిలో పోలీసులు దళిత యువకులపై అత్యంత దుర్మార్గంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ పట్టణంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకొచ్చాక దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వానికి దళితుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్నా తెనాలిలో దళిత యువకులపై దాడి చేసిన సిఐ, ఇతర పోలీసులపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు 307 నమోదు చేయాలని, ఉద్యోగం నుంచి తొలగించాలని, అరెస్టు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం మండల కార్యదర్శి పి.వీరయ్య, కె.సుబ్బారావు, వసంతరావు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నేతలు

ఘనంగా వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు 31వ రోజు మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో గ్రంథాలయ పుస్తక పఠనంలోని నీతి కథలను చదవించి, చెప్పించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ జి.శేషారత్నం విద్యార్థులకు సెల్‌ఫోన్లు, వాటి దుష్ఫలితాలపై అవగాహన కల్పించారు. కంప్యూటర్ విజ్ఞానం పెంచుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్ పి.శంకర్ విద్యార్థులకు స్వర్ణాంధ్ర - 2047 అంశంపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ విటి.సందీప్‌కుమార్, ఎమ్‌డి.అస్లాంపాషా, ఎం.కనకదుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కృషి చేసిన వారికి గుర్తింపు

దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్

ప్రజాశక్తి - దెందులూరు

తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి కూడా పార్టీ అండగా నిలుస్తుందని, తగిన సమయంలో వారికి సముచిత స్థానం అందిస్తుందని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఆయనను దుగ్గిరాలలోని ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్‌గా, జిల్లా డిసిసిబి ఛైర్మన్‌గా ఇటీవల నియమితులైన పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మంగళవారం స్నేహపూర్వకంగా కలిశారు. ఈ నెల నాలుగో తేదీన ఏలూరులో జరగనున్న డిసిసిబి ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, 6న విజయవాడలో జరగనున్న రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని చింతమనేనిని ఆహ్వానించారు.

రహదారి భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రతిఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని ఎంవిఐ రమేష్‌బాబు సూచించారు. ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం వాహనదారులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా అధికారులు పాల్గొని విద్యార్థులకు, యువతకు రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపటం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాహన తనిఖీ అధికారి రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు.

కుట్టు శిక్షణ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండల పరిధిలోని తుక్కులూరులో టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఎంపిడిఒ రాఘవేంద్రనాథ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణలో ఉన్న మహిళలతో మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుష్మ, పంచాయతీ కార్యదర్శి చంద్రిక, శ్రావణి, మణికంఠ, టైలరింగ్ ట్రైనర్ అంజినాదేవి, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు సురేష్, రమేష్ పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ముగ్గురికి ఉద్యోగోన్నతులు

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ముగ్గురు సిబ్బందికి ఉద్యోగోన్నతులు లభించగా అందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎస్ఎన్.మూర్తి అందించారు. ఆలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అయినంపూడి రమణరాజు సహాయ కార్యనిర్వాహణాధికారిగా, సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎంఎన్‌వి.రాధిక సూపరింటెండెంట్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డి.నవీన్‌కృష్ణ సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతులు పొందిన వారిలో ఉన్నారు.

ముగిసిన మెగా క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - వేలేరుపాడు

మండలంలో కీర్తిశేషులు ఎన్‌టిఆర్ పేరు మీద 45 రోజుల పాటు నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. టిడిపి మండలాధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో టోర్నీ నిర్వహించారు. వేలేరుపాడుకు చెందిన విరాట్ 11 యర్రా మధు, జయవరపు వెంకన్న టీమ్ ప్రథమ బహుమతి గెలుపొందింది. ద్వితీయ బహుమతిని కన్నయ్యగుట్ట టీమ్, తృతీయ బహుమతి కుక్కునూరు మండలం దాచారం టీమ్ గెలుపొందింది. ఎస్ఐ రామారావు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు కురిమెళ్ల సుధాకర్, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు శాఖమూరి సంజీవులు, పసుపులేటి లక్ష్మయ్య, సావిలి సుభాష్, కోటిపల్లి ముత్యాలరావు, కొమ్మన వెంకటేశ్వర్లు, కరుటూరి రాధాకృష్ణ, కట్టం రాంబాబు, గొంది నాగేశ్వరరావు, బీరం అంజి, నోపా శ్రీరాములు, చిట్టిపోతుల పోసి, కురిమెళ్ల కృష్ణ, జనసేన నాయకులు మేచినేని సంజయ్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి పదవులు కేటాయించాలి

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం, నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ

ప్రజాశక్తి - చింతలపూడి

నాయీ బ్రాహ్మణులు రానున్న రోజుల్లో రాజకీయంగా ఎదిగేలా ఒక ఎంఎల్‌ఎ, ఒక ఎంఎల్‌సి ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరావు, నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు, డాక్టర్ లంక వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలో సత్యశ్రీ కళ్యాణ మండపంలో నాయీ బ్రాహ్మణుల జిల్లా కార్యవర్గ సమావేశం, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి జయంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకాతిరుమల కళ్యాణ మండపం గురించి, నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల కరెంటు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MAJJI SAISRI** W/o Majji Bangaru Naidu, D.No. 11-1-64/B, Near Mosque, Darga Street, NARASAPURAM-534275, W.G.Dt. A.P. I have changed my name from **MEKA SAISRI** (Old name) to **MAJJI SAISRI** (New name) hence forth I am being called **MAJJI SAISRI** W/o Majji Bangaru Naidu, for all purposes.

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు నగరం తూర్పు వీధి ఆంజనేయస్వామి గుడి వద్ద, డోర్ నెంబర్. 7C-10-41 రు కాపురస్తులు శెట్టి పద్మావతి, భర్త: బాబురావు అను నాయొక్క ఒరిజినల్ లింకు దస్తావేజులు పడిపోయినవి. ఏలూరు ఆర్.సి లో 1వ పుస్తకం దస్తావేజు నెంబర్ **7335/1995** ది.04-11-1995 తేదీన రిజిస్టర్ కాబడి ఉన్నవి. సదరు ఒరిజినల్ లింకు దస్తావేజులు ది.18-05-2025 వ తేదీనాడు మా ఇంటి వద్ద నుండి పెద్ద పోస్ట్ ఆఫీస్ సమీపంలో జిరాక్స్ తీర్చుకునేందుకు వెళ్లగా మార్గం మధ్యలో పడిపోయాయి. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ కింది అడ్రస్ కు తెలియజేయగలరని కోరుచున్నాను.

శెట్టి పద్మావతి
W/o. బాబురావు
తూర్పువీధి, ఆంజనేయస్వామి గుడి వద్ద
ఏలూరు, ఏలూరు జిల్లా
సెల్ నెం: 90002 66217

దేవదాయ ధర్మదాయ శాఖ

భూములు కౌలు హక్కునకు టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, గోటేరు గ్రామంలో ఈక్రింది తెలిపిన దేవస్థానముల యొక్క సంపూర్ణ హక్కు భుక్తములో ఉండియున్న వ్యవసాయ భూములు 2025-2026 సం॥రం నుండి 2027-2028 సం॥రములకు గాను శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవాలయ కార్యాలయము యందు శ్రీయుత తనిఖీదారు, దేవదాయ ధర్మదాయ శాఖ, తణుకు డివిజన్ వారి సమక్షమున సదరు దేవస్థానము ఫౌండర్ ట్రస్టీ వారిచే బహిరంగ వేలము నిర్వహించబడును. కావున పాటదారులు యావన్మంది పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

I. శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,గోటేరు, ఇరగవరం మండలం

వ.నెం.	భూమి ఉన్న గ్రామం	సర్వే నెంబరు	విస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లో	కాలపరిమితి	వేలం జరుగు తేదీ, సమయం,ప్రదేశం
1	గోటేరు	39	6.12	3000/-	2025-2026 సం రం నుండి 2027-2028 సం రం వరకు అనగా 3 సం రంలు	ది 14.06.2025 వ తేదీ శనివారం ఉదయం గం.10.00 లకు సదరు గ్రామములోని శ్రీ స్వామి వారి ఆల యము నందు
2	గోటేరు	36/2	6.37	3000/-		
3	గోటేరు	37/1, 38/2	5.96	3000/-		
			18.45			

II. శ్రీ ఇరగవరం ధర్మాదాయం,గోటేరు, ఇరగవరం మండలం,

వ.నెం.	భూమి ఉన్న గ్రామం	సర్వే నెంబరు	విస్తీర్ణం య.సెంట్లు	ధరావతు రూ.లో	కాలపరిమితి	వేలం జరుగు తేదీ, సమయం,ప్రదేశం
1	ఇరగవరం	443	4.85	3000/-	2025-2026 సం రం నుండి 2027-2028 సం రం వరకు అనగా 3 సం రంలు	ది 14.06.2025 వ తేదీ శనివారం మధ్యాహ్నం గం.3.00 లకు సదరు గ్రామములోని శ్రీ స్వామి వారి ఆల యము నందు
2	అర్జునుడు పాలెం	533/1	1.12	3000/-		
			5.97			

నోట్: 1. GO నెం. 379 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. 2. పాటదారు ధరావతు చెల్లించి పాల్గొను నిర్ణయం. 3. హెచ్చు పాటదారు పాట అయిన వెంటనే ఒక సంవత్సరం నగదు శిస్తు అడ్వాన్సుగా చెల్లించు నిర్ణయం మరియు 3 సం॥రముల శిస్తుకు సరిపడు హామీగా ఇచ్చే నిర్ణయం. మిగిలిన వివరములకు ఆఫీసు పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

గోటేరు, తేది: 04-06-2025 సం/- ఫౌండర్ ట్రస్టీ

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి భీమవరం వారి కోర్టులో
ఐ.పి.నెం. 19/2025

పిటీషనర్స్ పేర్లు వారి అడ్రస్సులు:-

1) మజ్జి పెద్దిరాజు, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 46 సం॥, మగ, ఇండియన్, నివాసం: రంగమన్నార్‌పేట, పాలకొల్లు, ప్రస్తుతం డోరు నెం. 3-4, ఎఫ్.సి.ఐ.రోడ్డు, 18వ వార్డు, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.
2) మజ్జి మాధవి, భర్త: పెద్దిరాజు, వయస్సు 34 సం॥, ఆడ, ఇండియన్, నివాసం: రంగమన్నార్‌పేట, పాలకొల్లు, ప్రస్తుతం డోరు నెం. 3-4, ఎఫ్.సి.ఐ.రోడ్డు, 18వ వార్డు, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.

రెస్పాండెంట్లు : స్టాష్‌ఫిన్ అండ్ 41 మంది వగైరాలు:
రెస్పాండెంట్లు పేర్లు వారి అడ్రస్సులు:-

రెస్పాండెంట్-1 : స్టాష్‌ఫిన్ - 18వ ఫ్లోర్, మాగ్నం గ్లోబల్‌పార్క్, గోల్ఫ్‌కోర్స్, ఇఎక్స్‌టిరోడ్డు, ఎస్.ఇ.సి.58, గుర్‌గాం-122011, హర్యాణా స్టేట్, ఇండియా.
రెస్పాండెంట్-2 : రూపీరెడీ - వాటికా ట్రియాంగిల్, 7వ ఫ్లోర్, మెహ్‌రోలి గుర్‌గాం రోడ్, బ్లాక్-బి, సుశాంత్ 10కె, ఫేజ్-1, గుర్‌గాం, హర్యాణా స్టేట్-122002, ఇండియా.
రెస్పాండెంట్-3 : మొబిక్విక్ - ఒన్ మొబిక్విక్ సిస్టమ్స్ లిమిటెడ్, యూనిట్ నెం.102, 1వ ఫ్లోర్, బ్లాక్-బి, పెగాసస్, గోల్ఫ్‌కోర్స్ రోడ్, సెక్టార్-53, గురుగ్రాం, హర్యాణా స్టేట్-122003, ఇండియా.
రెస్పాండెంట్-4 : ట్రూబ్యాలన్స్ - ది సర్కిల్ వర్క్, 5వ ఫ్లోర్, హుండా సిటీ సెంటర్, మెట్రోస్టేషన్, సెక్టార్-29, గురుగ్రాం, హర్యాణా స్టేట్-122001, ఇండియా.
రెస్పాండెంట్-5 : క్రెడిట్ బీ - 4వ ఫ్లోర్, మెరెసైడ్ హైట్స్, 1వ మెయిన్‌రోడ్, సాక్షి నగర్, పిఐఐ లేఅవుట్, మహదేవపుర, బెంగళూర్-560016.
రెస్పాండెంట్-6 : మనీవ్యూ - నెం.17, 3వ ఫ్లోర్, అవుటర్ రింగ్ రోడ్, బెల్లందూర్, బెంగళూర్, కర్నాటక స్టేట్-560087, ఇండియా.
రెస్పాండెంట్-7 : నవి - 2వ ఫ్లోర్, వైష్ణవి టెక్ స్క్వేర్, ఐ బళ్లూర్ విలేజ్, బెగుర్‌హుబ్లి, బెంగళూర్-560102, కర్నాటక స్టేట్-560102, ఇండియా.
రెస్పాండెంట్-8 : ఒలివి - స్మార్ట్ కాయిన్ ఫైనాన్షియల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండిక్యూబ్‌గమ్మ, నెం.293/154/172, 2వ ఫ్లోర్, అవుటర్ రింగ్‌రోడ్, కదుబీసనహళ్లి, బెంగళూర్, కర్నాటక స్టేట్-560103.
రెస్పాండెంట్-9 : ఇన్‌స్టామనీ - యూనిట్ నెం.1006, 10వ ఫ్లోర్, డి.ఎల్.హెచ్.పార్క్, ఎస్.వి.రోడ్, గోరేగావ్, వెస్ట్ ముంబై-400062, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.
రెస్పాండెంట్-10 : రామ్‌ఫిన్‌కార్ప్ - 4338, పదం సింగ్ రోడ్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ-110005.
రెస్పాండెంట్-11 : లోన్‌ఫ్రంట్ - # 1, దోమ్లూర్ లేఅవుట్, నెక్స్ట్ టూ దోమ్లూరు పోస్ట్ ఆఫీస్, బెంగళూరు, కర్నాటక స్టేట్-560071
రెస్పాండెంట్-12 : కిస్సత్ -10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070.
రెస్పాండెంట్-13 : రింగ్ - ఆఫీస్ యూనిట్స్, 2.3 అండ్ 4, 10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.
రెస్పాండెంట్-14 : పేమీ - లాజిక్స్ ఇన్ఫోటెక్ పార్క్ డి-5, 3వ ఫ్లోర్, సెక్టార్-59, నోయిడా యూ.పి. స్టేట్-201301.
రెస్పాండెంట్-15 : ఫాటాక్ పే - 1ఎ, ఫాటాక్ పే డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోపోలిస్, నాలెడ్జి పార్క్, మహాకాళీ కేవ్స్ రోడ్, అంధేరి, ఈస్ట్ ముంబై-93, ఇండియా.
రెస్పాండెంట్-16 : బ్రాంచ్ - 01, ఎడబ్ల్యూఎఫ్ ఐ ఎస్, స్పేస్ సొల్యూషన్స్, 4వ ఫ్లోర్, వి.ఐ.ఒ.యస్. టవర్స్, ఆఫ్ ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హై-వే, సివిరి చెంబూర్ రోడ్, ముంబై, మహారాష్ట్ర స్టేట్-400037.
రెస్పాండెంట్-17 : బజాజ్ ఫిన్ సర్వ్ - బజాజ్ ఫిన్‌సర్వ్ ఆఫీస్, అహ్మద్ నగర్ రోడ్, విమన్ నగర్, పూణే-411014.
రెస్పాండెంట్-18 : స్టాష్‌ఫిన్ - 18వ ఫ్లోర్, మాగ్నం గ్లోబల్‌పార్క్, గోల్ఫ్‌కోర్స్, ఇఎక్స్‌టిరోడ్డు, ఎస్.ఇ.సి.58, గుర్‌గాం-122011, హర్యాణా స్టేట్, ఇండియా.
రెస్పాండెంట్-19 : ట్రూబ్యాలన్స్ - ది సర్కిల్ వర్క్, 5వ ఫ్లోర్, హుడా సిటీ సెంటర్, మెట్రోస్టేషన్, సెక్టార్-29, గుర్‌గాం-122001, హర్యాణా స్టేట్, ఇండియా.
రెస్పాండెంట్-20 : క్రెడిట్‌బీ - 4వ ఫ్లోర్, మెరెసైడ్ హైట్స్, 1వ మెయిన్ రోడ్, సాక్షి నగర్, పిఐఐ లేఅవుట్, మహదేవపుర, బెంగళూర్-560016.
రెస్పాండెంట్-21 : మనీవ్యూ - నెం.17, 3వ ఫ్లోర్, అవుటర్ రింగ్ రోడ్, బెల్లందూర్, బెంగళూర్, కర్నాటక స్టేట్-560087.
రెస్పాండెంట్-22 : ఫిబె - 404, ద ఛాంబర్స్, నియర్ గణపతి మందిర్ చౌక్, స్మార్ట్ చౌక్, విమన్ నగర్ రోడ్, పూణే, మహారాష్ట్ర స్టేట్-411014.
రెస్పాండెంట్-23 : కిస్సత్ - 10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.
రెస్పాండెంట్-24 : రింగ్ - ఆఫీస్ యూనిట్స్, 2,3 అండ్ 4, 10వ ఫ్లోర్, టవర్-4, ఈక్వినాక్స్ పార్క్, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబై-400070, మహారాష్ట్ర స్టేట్, ఇండియా.
రెస్పాండెంట్-25 : పేమీ - లాజిక్స్ ఇన్ఫోటెక్ పార్క్ డి-5, 3వ ఫ్లోర్, సెక్టార్ -59, నోయిడా యూ.పి. స్టేట్-201301.
రెస్పాండెంట్-26 : ఫాటాక్ పే-1ఎ, ఫాటాక్ పే డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోపోలిస్, నాలెడ్జి పార్క్, మహాకాళీ కేవ్స్ రోడ్, అంధేరి, ఈస్ట్ ముంబై-93, ఇండియా.
రెస్పాండెంట్-27 : బ్రాంచ్-01, ఎడబ్ల్యూఎఫ్ ఐ ఎస్, స్పేస్ సొల్యూషన్స్, 4వ ఫ్లోర్, విఐఒఎస్ టవర్స్, ఆఫీస్ ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హై-వే, సివిరి చెంబూర్ రోడ్, ముంబై, మహారాష్ట్ర స్టేట్-400037.
రెస్పాండెంట్-28 : రూపీరెడీ - వాటికా ట్రయాంగిల్, 7వ ఫ్లోర్, మెహ్‌రోలి గుర్‌గాం రోడ్, బ్లాక్-బి, సుశాంత్ 10కె, ఫేజ్-1, గుర్‌గాం, హర్యాణా-122002.
రెస్పాండెంట్-29 : ఎమ్‌పాకెట్ - పిఎస్ శ్రీజన్ కార్పొరేట్ పార్క్, టవర్-1, 1204, సెక్టార్-5, కొలకత్త, వెస్ట్ బెంగాల్ -700091.
రెస్పాండెంట్-30 : హెచ్.డి.ఎఫ్.సి. క్రెడిట్ కార్డ్ - నెంబర్ బిజ్ గ్రో 4577 0460 0226 7456 ద మేనేజర్ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ కార్డ్స్ డివిజన్, డోర్ నెం.94, ఎస్‌పిఎస్‌టేట్, బస్-స్టాండ్ వావిన్, మెయిన్‌రోడ్, మొగప్పైర్, వెస్ట్ చెన్నై -600058.
రెస్పాండెంట్-31 : ఆర్‌బిఎల్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్ నెం. ఆఫ్ సూపర్ కార్డ్ 5256 1188 3123 1857, ఆర్ బి ఎల్ బ్యాంక్: లిమిటెడ్ కార్డ్స్ ఆపరేటింగ్ సెంటర్ యూనిట్ - 306-311, 3వ ఫ్లోర్, జెఎమ్‌డి మెగా పోలిస్, సోహ్నరోడ్, గుర్‌గ్రాం - 122018.
రెస్పాండెంట్-32 : యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్ ఎస్ 4700 1101 0746 9621 మేనేజర్, కస్టమర్‌కేర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపియు, 1వ ఫ్లోర్, గిగాప్లెక్స్, ప్లాట్ నెం.1, టి-5, నవిముంబై - 400708.
రెస్పాండెంట్-33 : యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్ నియో 5305 6202 2706 6822 మేనేజర్, కస్టమర్‌కేర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపియు, 1వ ఫ్లోర్, గిగాప్లెక్స్, ప్లాట్ నెం.1, టి-5, ఎమ్ ఐ డి సి ఎయిరోలి నాలెడ్జిపార్క్, ఎయిరోలి నవిముంబై - 400708.
రెస్పాండెంట్-34 : ఎస్‌బిఐ కార్డ్ - సింప్లీ క్లిక్ 5287 3498 8595 4978 ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎస్‌బిఐ కార్డ్) డి ఎల్ ఎఫ్ సైబర్ సిటీ టవర్-సి, బ్లాక్-2, బిల్డింగ్-3, 12వ ఫ్లోర్, డిఎల్ఎఫ్ ఇన్ఫినిటీ టవర్స్, గుర్‌గ్రాం హర్యాణా స్టేట్ - 122002.
రెస్పాండెంట్-35 : యియ్యపు స్వరాజ్యలక్ష్మి, భర్త: రామచంద్రరావు, వయస్సు 68 సంవత్సరాలు, ఆడ, నివాసం: రేపాక సత్రం వెనుక, ఫావుకార్‌పేట, పాలకొల్లు - 534260.
రెస్పాండెంట్-36 : సందక వెంకట దుర్గారావు అలియాస్ వెంకన్న, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 35 సంవత్సరాలు, మగ, నివాసం: రేపాక సత్రం వెనుక, ఫావుకార్‌పేట, పాలకొల్లు - 534260.
రెస్పాండెంట్-37 : రాజా రామలక్ష్మి, భర్త: నారాయణ, వయస్సు 60 సంవత్సరాలు, ఆడ, నివాసం: సూర్య పబ్లిక్ స్కూల్, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.
రెస్పాండెంట్-38 : క్రొవ్విడి రామలింగేశ్వరరావు, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 60 సంవత్సరాలు, మగ, నివాసం: భారతీయ విద్యా భవన్ వెనుక, శ్రీరాం పేట, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.
రెస్పాండెంట్-39 : దేవిరెడ్డి సూర్యకుమారి, వయస్సు 50 సంవత్సరాలు, ఆడ, నివాసం: కృష్ణభవాని హాస్పటల్ ప్రక్కన, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.
రెస్పాండెంట్-40 : పూలు రమణ, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 40 సంవత్సరాలు, ఆడ, బిజినెస్, బొమ్మన షోరూం ప్రక్కన, మెయిన్‌రోడ్డు, పాలకొల్లు, ప॥గో॥ జిల్లా.
రెస్పాండెంట్-41 : ఎస్ బాలాజీ రెడ్డి, తండ్రి: నాట్‌నోన్, వయస్సు 55 సంవత్సరాలు, మగ, సుజాత లక్ష్మీ ఫైనాన్స్, నివాసం: అనపర్తి, తూ॥గో॥ జిల్లా.
రెస్పాండెంట్-42 : ద అఫీషియల్ రిసీవర్, ఏలూరు, ఏలూరు జిల్లా.

పై నంబరు పిటీషనులో పిటీషనర్లు అయిన 1) మజ్జి పెద్దిరాజు, 2) మజ్జి మాధవి గార్లను ఇన్సాల్వెంట్‌గా ఉత్తర్వులు జారిచేయమని మరియు వీరి ఇరువురు తాలూకు ఆస్తులను అఫీసియల్ రిసీవర్ గారిని అడ్మినిస్టరు చేయమని శ్రీయుత పై వారి కోర్టులో పిటిషను దాఖలు చేసుకునియున్నారు. దానిపై ప్రజానీకానికి ఎవ్వరికైనను ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. **18-06-2025** సం.రం తేదిన ఉదయం గం. **10-30** ని॥లకు శ్రీయుత పై కోర్టు వారి యెదుట హాజరు అయి వారి ఆక్షేపణలు తెలియచేసుకోవలెను.

మారెళ్ళ నరసింహమూర్తి
భీమవరం పిటీషనర్ తరుపున అడ్వకేట్
ది. 01-06-2025 తటవర్తి వారి వీధి, భీమవరం-1
సెల్: 89775 86684

CHANGE OF NAME

I, **MANISH KUMAR JAIN** S/o Sukhraj jain, D.No. 5-7-12, Bangaru Shopula Veedhi,Tailor Peta, NARASAPURAM-534275, W.G.Dt. A.P. I have changed my name from **MANISH JAIN** (Old name) to **MANISH KUMAR JAIN** (New name) hence forth I am being called **MANISH KUMAR JAIN** S/o Sukhraj jain, for all purposes.

పాస్‌పోర్ట్ పోయినది

యెలుమర్తి లలితా కుమారి, భర్త, బాలాజీ, డోర్ నెంబర్ 2-62, తాళ్ళ చెరువు రోడ్, చింతపర్రు, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా, ఎ.పి ప్రజలకు తెలియజేయునది ఏమనగా

నేను వైజాగ్ పాస్ పోర్ట్ ఆఫీస్ నుంచి ది. 05-10-2018 న **S5307368** నెంబర్, పాస్ పోర్ట్ తీసుకున్నాను. నేను నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ను తీసికొని ది. 04-05-2025 న మా ఇంటి నుంచి పాలకొల్లుకు మోటార్ సైకిల్‌పై జెరాక్స్ కాపీలు తీయించుటకు రాగా దారిలో నా ఒరిజనల్ పాస్ పోర్ట్ పడిపోయింది. దారిలో ఎంత వెదికినా దొరకలేదు. కాబట్టి నా ఒరిజినల్ పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్‌కు అందజేయగలరు.

నా సెల్ నెంబర్: 99487 78977